www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 12 | జనవరి | 2026



# 18న శతాబ్ది సమర సంబురం

## -కమ్యూనిస్టుల సమర నినాదమే ఖమ్మం









భారతదేశ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం 1925 డిసెంబర్ 26న ఆవిష్కృతమైంది. అప్పటి వరకు కమ్యూనిస్టు పార్టీ అభిమానులుగా ఎర్ర జెండా పేరుతో కార్యక్రమాలు నిర్వహించిన వారంతా ఏకమై వారి చర్చలు, ఆలోచనల అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ పురుడుపోసుకుంది. ఆవిర్భావం నుంచే నిర్బంధాలను ఎదుర్కొంది. బ్రిటిష్ సామ్రాజ్యవాద కాలంలోనే రష్యా విప్లవ విజయాలకు ప్రభావితులైన అనేక మంది విప్లవకారులు కమ్యూనిస్టు గ్రూపులుగా ఉండి ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు గ్రూపులుగా ఉన్నప్పుడే విషాద, కాన్‌పూర్, మీరట్ లాంటి కుట్ర కేసులను ఎదుర్కొన్నారు. రాజకీయ యవ్వనికపై అనేక పార్టీలు భారతదేశంలో ఉద్భవించాయి. అదే రీతిలో కాల గర్భంలో కలిసిపోయాయి. కొన్ని పార్టీలకు చరిత్రే లేదు. మరికొన్ని పార్టీలు ప్రాంతీయవాదాలు, అధికార యావతో ఆవిర్భవించిన ఎక్కువ కాలం మనుగడ సాధించలేకపోయాయి. ఇవి కేవలం వ్యక్తుల ప్రయోజనాల కోసం సంకుచిత ఆశయాలతో ఏర్పడ్డవి. కానీ భారత కమ్యూనిస్టు పార్టీకి ఓ లక్ష్యం ఉంది, ఓ ఆశయం ఉంది. అన్నింటికి మించి అజరామరమైన సిద్ధాంతం ఉంది. మనిషిని మనిషి దోచుకోలేని ఓ సమాజం ఏర్పడాలని ఆర్థిక, సామాజిక రంగాల్లో సమభావం ఉండాలని కమ్యూనిస్టు పార్టీ ఆకాంక్ష. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం తీర్మానం చేసిన తొలి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ 1925లో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తీర్మానం చేస్తే రెండేళ్ల తర్వాత 1927లో మద్రాస్ సభలో కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసింది. స్వాతంత్ర్య పోరాటంలోనూ వీరోచిత పాత్ర పోషించిన కమ్యూనిస్టులు భగత్‌సింగ్‌ను ఉరి తీయ్యవద్దని తీర్మానించారు. జలియన్‌వాలాబాగ్ ఉచకోతకు వ్యతిరేకంగా పోరాడిది కూడా కమ్యూనిస్టులే. ఆది నుంచి అకుంఠిత దీక్షతో కమ్యూనిస్టులు పనిచేశారు. స్వాతంత్ర్య అనంతరం ఈ దేశంలో గూడుకట్టుకున్న  అనేక మూఢనమ్మకాలపై పోరాడుతూనే పాలకుల ద్వారా సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేయాలని పోరాడింది. రాభభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, దున్నేవాడికే భూమి దక్కాలని పోరాడి విజయం సాధించింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు మొదలు అనేక పోరాట విజయాలను సాధించింది. సాయుధ పోరాట ఘట్టం ప్రపంచ చరిత్రలో సువర్ణక్షర లిఖితం. అధికారాన్ని పొందలేక పోవచ్చు కానీ అంతకంటే మించిన ప్రజల అభిమానాన్ని కమ్యూనిస్టు పార్టీ చురగొన్నది. అధికారం కోసం తన సిద్ధాంతాన్ని ఎప్పుడు వదిలి పెట్టలేదు. ప్రజల పక్షమే తన పక్షమని నినాదించింది. ఇటువంటి సుదీర్ఘ చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు వేడుకను ఖమ్మంలో జరుపుకుంటుంది. శతాబ్ది ఉత్సవ సంబురాలు జరుగుతున్న వేళ దేశం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుంది. ఒక పక్క మతోన్మాదం మరో పక్క ధనోన్మాదం ఈ దేశాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. మైనార్టీలు దేశభక్తులు కాదని దేశ ద్రోహులనే ప్రచారం ఒక పక్క ప్రభుత్వమే ఒక మతాన్ని ప్రేరేపించడం లేదా ప్రచారానికి పూనుకోవడం ద్వారా భారతదేశ లౌకికవాదానికి తూట్లు పొడవడం, సెక్యూలరిజాన్ని పక్కన పెట్టడం ద్వారా ఒక పెనుప్రమాదాన్ని ఈ దేశానికి తెచ్చిపెడుతుంది. మతం ప్రాతిపదికన అధికారం పొందడమే పాలకుల లక్ష్యంగా మారింది. ఈ మతం ముసుగులో అనేక మంది దేశ ద్రోహులు దేశ భక్తులుగా మారిపోతున్నారు. జాతిపితను చంపిన వారికి గుడికట్టే రోజులు, ఎన్‌కౌంటర్ల పేరిట మారణ హోమం జరపండి, తుద ముట్టించండి అనే ఆదేశాలు జారీ చేస్తున్న వారు ఇప్పుడు కొందరి దృష్టిలో సాహసవంతులుగా కనిపిస్తున్నారు. ఇది దురదృష్టకర పరిణామం. ఇదే సమయంలో ధనోన్మాదం పెరిగిపోయింది. తృప్తి అన్న పదం చాలా మంది మది నుండి తొలగిపోయింది. వీలైనంత పోగేసుకునే యత్నంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయి. ఆర్థిక దోపిడీకి కేంద్ర పాలకుల వత్తాసు కారణంగా దేశ సంపద పదుల సంఖ్యలో ఉన్న సంపన్న వర్గాల చేతుల్లో పోగుపడింది. ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యమ గడ్డ ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయి. శతాబ్ది ఉత్సవాలు ఏడాది పొడవునా జరగగా ముగింపు సభ ఖమ్మంలో జరుగుతుంది. ఖమ్మం కమ్యూనిస్టుల సమర నినాదం. అనేక ఉద్యమాలు పురుడుపోసుకున్న ఉద్యమ నేల ఇది. నిర్బంధాలను సైతం ధిక్కరించి రణ నినాదమిచ్చిన యోధులు తిరగడిన ఖమ్మంలో జరుగుతున్న శతాబ్ది ఉత్సవాలు రేపటి ఉద్యమాలకు  ప్రేరణగా నిలవనున్నాయి. పెరిగిన నిరుద్యోగం, అవినీతి, బంధుప్రీతి, ఆర్థిక అంతరాలు వీటన్నింటిని ఎదుర్కొనేందుకు బహుళ జన ప్రయోజనాలు లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలు సాక్షిగా భవిష్యత్తు ఉద్యమాలు విజయం సాధించాలని ఆ ఉద్యమాలకు  ఖమ్మం వేదిక కావాలని ఆకాంక్షిస్తూ

ఏనుగు వెంకటేశ్వరరావు
ప్రజాపక్షం/ఖమ్మం

# సిపిఐ సారథులు వీరే..


నల్లమల గిరిప్రసాద్



టిబి విఠల్‌రావు


ఎస్. రామనాథం



పువ్వాడ నాగేశ్వరరావు



టివి చౌదరి


సిద్ధి వెంకటేశ్వర్లు


కూనంనేని సాంబశివరావు


బాగం హేమంతరావు


పోటు ప్రసాద్


దండి సురేష్

**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీకి సంబంధించి ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక విశిష్ట స్థానం ఉంది. ఇక్కడ ఎన్నోన్నె ప్రజా ఉద్యమాలు పురుడు పోసుకున్నాయి. విభిన్న ఆచార, వ్యవహారాల సంస్కృతుల సమ్మేళనంగా విరాజిల్లిన ఖమ్మ ఆది నుంచి కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉంది. 1953 వరకు ఖమ్మం జిల్లా వరంగల్ జిల్లాలో అంతర్భాగంగా ఉండేది. 1953 అక్టోబర్ 19న వరంగల్ జిల్లా నుంచి విడివడి ఖమ్మం జిల్లాగా అవతరించింది. అంతకు ముందు కమ్యూనిస్టు పార్టీకి వీరమాచినేని ప్రసాద్ (బొంబాయి ప్రసాద్) కార్యదర్శిగా పనిచేశారు. ఖమ్మం జిల్లా విడివడిన తర్వాత 1954 నుంచి 1964 వరకు నల్లమల గిరిప్రసాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేయగా 1965 నుంచి కొద్ది నెలల పాటు టిబి విఠల్‌రావు, 1966 నుంచి పది మాసాల పాటు సర్వదేవభట్ల రామనాథం కార్యదర్శులుగా పనిచేశారు. 1967లో భద్రాచలంలో జరిగిన మహాసభలో పువ్వాడ నాగేశ్వరరావు కార్యదర్శిగా ఎన్నికై 1983 వరకు పని చేశారు. పువ్వాడ నాగేశ్వరరావు శాసన మండలికి ఎన్నిక కావడంతో టివి చౌదరి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన 1983 నుంచి 1995 వరకు కార్యదర్శిగా పనిచేశారు. 1995లో సిద్ధి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన 1995 నుంచి 2005 జనవరి 26 వరకు జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. ఖమ్మంలో జరిగిన మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కూనంనేని సాంబశివరావు 2005 నుంచి 2009 వరకు జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009 శాసనసభ ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి శాసనసభ్యునిగా ఎన్నిక కావడంతో కూనంనేని స్థానంలో బాగం హేమంతరావు జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. హేమంతరావు 2009 నుంచి 2018 వరకు జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. పోటు ప్రసాద్ 2018 నుంచి 2024 నవంబర్‌లో ఆయన మరణించేంత వరకు జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. ఆయన మరణానంతరం అప్పటి జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పార్టీ బాధ్యతలు నిర్వర్తించారు. 2025 జూలై మాసంలో మధిరలో జరిగిన జిల్లా మహాసభలో దండి సురేష్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

# పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే జనాదరణ



-సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
-శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి
- ఎంఎల్ఏ కూనంనేని సహకారంతో అభివృద్ధి చేసుకుందాం
- పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐ కార్పోరేటర్లతోనే సాధ్యం
సిపిఐలో పలు కుటుంబాల చేరిక

2లో

## నివాసయోగ్య నగరంగా ఖమ్మం 2లో

## ముమ్మర ప్రచారం.. భారీ ఏర్పాట్లు 2లో

## 18 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్ 2లో

# నివాసయోగ్య నగరంగా ఖమ్మం

**-క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలి**
**-ఎన్‌టిఆర్ పార్కును ప్రారంభించిన మంత్రి తుమ్మల**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్రంలో నివాసయోగ్య నగరంగా ఖమ్మం ముందు వరుసలో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరంలోని 54వ డివిజన్‌లో రూ. 93.70 లక్షలతో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ పార్కును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి ప్రారంభించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్లను అక్రమించి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. ప్రభుత్వ స్థలాల్లో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పార్కు నిర్వహణ పటిష్టంగా చేపట్టాలన్నారు. ఆక్రమణలతో నీటి ప్రవాహాలకు అడ్డంకులు పెట్టడంతో సమస్యలు వస్తున్నాయని తెలిపారు. అధికారుల ప్లాన్ ప్రకారం సహకరించాలన్నారు. రోడ్ల విస్తరణతో అభివృద్ధితో పాటు వ్యాపారాలు మంచిగా జరుగుతాయని కొంత మందికి ఇబ్బందులు కలిగినా ఎంతో మందికి లబ్ది చేకూరుతుందన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం నగరం నివాస యోగ్య నగరాల్లో ముందు వరుసలో ఉందన్నారు. ఖమ్మంను పచ్చదనంతో పాటు పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలన్నారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన చేపడుతున్నామన్నారు. తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిన యుగ పురుషుడు ఎన్‌టిఆర్ అని తెలిపారు. రాజకీయాల్లో నిజాయితీ, నిబద్ధతకు బాటలు వేశారని అటువంటి మహానీయుని పేరు పార్కుకు పెట్టడం గర్వకారణమన్నారు. ఖమ్మంలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు లా అండ్ ఆర్డర్‌ను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుందని దీనితో ఖమ్మం నగరం శరవేగంగా ప్రగతి బాటలో పయనిస్తుందన్నారు. ఓట్లు ముఖ్యం కాదని అభివృద్ధే తన అభిమతమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, ఈఈ కృష్ణలాల్, డిఈ ధరణికుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ‘నూరేళ్ల అరుణ కేతనం’ ఆవిష్కరణ

**-హాజరుకానున్న సుద్దాల అశోక్‌తేజ, కూనంనేని**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** నూరేళ్ల అరుణ కేతనం కవితా సంకలనాన్ని సోమవారం ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ ఆవిష్కరించనున్నారు. ఖమ్మం డిపిఆర్‌సి భవనంలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, నవచేతన విజ్ఞాన సమితి సభ్యులు బాగం హేమంతరావు, అభ్యుదయ రచయితల సంఘం బాధ్యులు పల్లేరు వీరస్వామి, రాపోలు సుదర్శన్, కెవిఎల్ లతో పాటు ఖమ్మం జిల్లాకు చెందిన సాధనాల వెంకటస్వామినాయుడు, మువ్వా శ్రీనివాసరావు, లెనిన్ శ్రీనివాస్, రౌతురవి, కొంపెల్లి రామయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, రవి మారుత్, సీతారాం, ప్రసేన్, ఐవి రమణారావు లతో పాటు నూరేళ్ల అరుణ కేతనం కమిటీ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, శింగు నర్సింహారావు తదితరులు హాజరుకానున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ కవితా సంకలనాన్ని రూపొందించారు. ఖమ్మం జిల్లాకు చెందిన అనేక మంది కవులు రచించిన కవితలను ఈ సంకలనంలో పొందుపరిచారు.

# ముమ్మర ప్రచారం.. భారీ ఏర్పాట్లు

**-శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు సన్నద్ధమవుతున్న ఖమ్మం**






**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు విస్తృత ప్రచారం జరుగుతుంది. అదే రీతిలో సభను జయప్రదం చేసే క్రమంలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. లక్షలాది మంది ఈ సభకు హాజరు కావడంతో పాటు 15వేల మంది జనసేవాదళ్ కార్యకర్తలు నగర వీధుల్లో కవాతు చేయనున్నారు. జనసేవాదళ్ కార్యకర్తలతో పాటు ప్రదర్శనలో పాల్గొనే సిపిఐ కార్యకర్తలు,ప్రజా సంఘాల బాధ్యులు కుడిచేతితో జెండా పట్టుకుని ఎడమ చేయి పైకెత్తి నినదించే రీతిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు 40వేల జెండాలను సిద్ధం చేస్తున్నారు. గడిచిన వారం రోజులుగా పార్టీ కార్యాలయంలో సిపిఐ కార్యకర్తలు కర్రలకు జెండాలను అమర్చే పనిలో నిమగ్నమయ్యారు. మరో పక్క ఖమ్మం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా భారీ ఫ్లేక్సీలు, కటౌట్లను ఏర్పాటు చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ నేపథ్యం, పోరాట చరిత నేటి తరానికి తెలియజేయడంతో పాటు దేశ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పాలకుల వైఖరి ప్రజా పోరాటాల అవసరాలను తెలియజేస్తూ ఫ్లేక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిచ్చేవిధంగా ప్రత్యేకంగా కటౌట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 13న ఖమ్మం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా భారీ బెలూన్లను ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్నారు. 14న జిల్లా వ్యాప్తంగా ఇంటింటిపై ఎర్రజెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలను సంసిద్ధులను చేశారు. ఇప్పటికే జీపుజాతాలు ద్వారా రెండు దఫాలు జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించగా ఇప్పుడు అన్ని గ్రామాల్లోనూ ఆటోల ద్వారా శతాబ్ది సంబురాల ముగింపు సభ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మరో పక్క 40 దేశాల నుంచి హాజరయ్యే ప్రతినిధులకు ఆహ్వానం పలకడంతో పాటు సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులకు స్వాగత బ్యానార్లను ఏర్పాటు చేస్తున్నారు.12న కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. మొత్తంగా ప్రచార కార్యక్రమాలతో ఒక పక్క ప్రచారం మరో పక్క ముమ్మర ఏర్పాట్లతో సభను జయప్రదం చేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా యావత్ యంత్రాంగం నిమగ్నమైంది.

# పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే జనాదరణ



**ప్రజాపక్షం/పాల్వంచ :** పేదల కష్టాలు, కన్నీళ్ళు, సమస్యలను గుర్తించేది ఎర్రజెండానే అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. పట్టణ పరిధి శ్రీనివాస బంజార కాలనీకి చెందిన 167 కుటుంబాలకు చెందిన వారు ఆదివారం సాబీర్‌పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. వారికి సాబీర్‌పాషా ఎర్రకండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకొంటామని భరోసా ఇచ్చారు. పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే సిపిఐ జనాధరణ పొందుతుందన్నారు. పాల్వంచ బస్తీల అభివృద్ధి జరగాలంటే త్వరలో జరిగే కార్పోరేషన్ ఎన్నికలలో సిపిఐ బలపరిచిన అభ్యర్ధులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు సహకారంతో పాల్వంచను మరింత అభివృద్ధి చేసుకొందామని అన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు సంచులతో మన ముందుకు వచ్చే పార్టీలు, నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లేకుంటే మరింత గోసపడే ప్రమాదముందని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలన్నారు. పార్టీలో చేరిన వారు సిపిఐ ప్రజా సంఘాలలో బాద్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున సమస్యల పట్ల అవసరమైతే పోరాటాలకు సిద్ధం కావాలని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ సేలందించే పార్టీలనే ప్రజలు ఆదరిసాని అన్నారు. సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాది కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వారి నమ్మకాన్ని మరింత నిలబెడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. సమస్యల పరిష్కారమే ఏకైక ఎజెండా అని అందు కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమమని చెప్పారు. స్థానిక ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు పాల్వంచ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేయిస్తున్నారని, అభివృద్ధిని పరుగులు పెట్టించటానికి ప్రత్యేక గ్రాంట్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారని పేర్కొన్నారు. కొందరి నాయకుల స్వార్థం కోసం గత 20 సంవత్సరాలుగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగలేదన్నారు. దీనితో పట్టణం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పాల్వంచ, సుజాతనగర్, కొత్తగూడెంలను కలిపి కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత కూనంనేనిదేనన్నారు. త్వరలో జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐని గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకొందమన్నారు. ఈ నెల 18న, ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ నూరేండ్ల ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు ఇంటింటికి తండోపతండాలుగా కదిలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమతి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వి. పద్మజ, డి. సుధాకర్, ఇట్టి వెంకటరావు, శనగారపు శ్రీనివాసరావు, వైఎస్.గిరి, ఎస్ఏ. రహెమాన్, బివి. సత్యనారాయణ, ఆదినారాయణ, నాగమణి, కరీం, ఆలకుంట శోభన్, సిలువేరు చంద్రకళ, ఆశు బత్తులరాణి, కమ్మచెచ్చు రాంబాబు, ఎస్‌కే. రహీమ్, మద్దినేని పద్మ, మేల శ్రీను, నారపోగు నాగరాజు, జెట్‌పెట్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 18 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్

**-ఆ ఆరుగురి ఖాతాల్లో రూ. 547 కోట్లు కాజేసినట్లు గుర్తింపు**
**-సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి : సిపి**





**ప్రజాపక్షం/పెనుబల్లి:** గత నెల 24వ తేదీన వీఎం బంజర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు అయిన సైబర్ క్రైమ్ కేసులో ఇప్పటివరకు 18 మంది సైబర్ క్రైమ్ నేరగాళ్ళను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఖమ్మం జిల్లా సిపి సునీల్ దత్ తెలిపారు. ఆదివారం విఎం మంజరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపి మాట్లాడుతూ గత సంవత్సరం 2025 డిసెంబర్ 24న సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామానికి చెందిన మోదుగు సాయికిరణ్ ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ జరిపిన విఎం బంజర పోలీసులు ఈ కేసులో ఇప్పటివరకు 18 మందిని అరెస్టు చేయడం జరిగిందని అలాగే మరో ఆరుగురు పరారీలో ఉన్నారని, వీరి ద్వారా సుమారు 547 కోట్ల రూపాయలు సైబర్ నేరాలకు పారిపోయినట్లు గుర్తించడం జరిగిందని సిపి తెలిపారు. నిందితులలో ప్రధానంగా పోట్రు కళ్యాణ్ 114.18 కోట్లు, మోడ సతీష్ 135.48 కోట్లు, మోడ భాను ప్రియ 40.21 కోట్లు, ఉడతనేని వికాస్ చౌదరి 80.41 కోట్లు, కిన్నెర నరసింహ 92.54 కోట్లు రూపాయలను కాజేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. పైన పేర్కొన్న నిందితులు మరో ఆరుగురు ఏజెంట్ల నియమించుకొని 350 అకౌంట్లు తెరిపించి వీరి ద్వారా సైబర్ క్రైమ్ సొత్తును తమ తమ అకౌంట్లో మళ్ళించుకున్నట్లు తెలిపారు. ఈ సొత్తును మరో పదకొండు మంది అమాయకులను నమ్మించి బ్యాంకు అకౌంట్ తెరిపించి వారి అకౌంట్లో ద్వారా డబ్బులు కాజేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 24 మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్నారు. వీరిలో గతంలో ఆరుగురిని మరో 12 మందిని ఆదివారం అరెస్టు చేసినట్లు సిపి వివరించారు. నిందితులను 24 మందిలో 23 మంది సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వారు ఉండటంతో ఈ కేసును పూర్తిగా క్షుణ్ణంగా దర్యాప్తు జరుగుతున్నట్లు వివరించారు. నిందితులపై దేశంలోని 10 రాష్ట్రాలలో 100కు పైగా సేవక్ క్రిమినల్ కేసులు ఉన్నాయని అలాగే వేరే దేశాలు అయినా కాంబోడియా, ఆస్ట్రేలియా లాంటి అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నిరసనతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా భారతదేశంలోని పౌరులకు పెట్టుబడి పెట్టి మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్ బెట్టింగు, షేర్ మార్కెట్లు పెట్టుబడులు కరెన్సీ ట్రేడింగ్ పేరుతో మోసాలకు పాల్పడినారని సిపి వివరించారు. విచారణ ద్వారా 547 కోట్లు కాజేసినట్లు గుర్తించామనొ, నేరస్తులు వాడిన బ్యాంక్ అకౌంట్ లను నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ దాహాతో పరిశీలించి నప్పుడు బ్యాంక్ అకౌంట్ లో పైన దేశ వ్యాప్తంగా అప్పల రాష్ట్రాలలో వందల సంఖ్యలో సేవా ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ ద్వారా సంపాదించిన ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని కేసు విచారణలో వెలుగు చూసిన విషయాలను సైబర్ క్రైమ్ సంబంధించిన దర్యాప్తు సంస్థలకు అప్పగించడం జరుగుతుందని సిపి సునీల్ దత్ తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఈ సైబర్ క్రైమ్ నిందితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులకు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ లో ఇవ్వరాదని, మనీ ఆశ చూపిస్తే ఎవరు ప్రలోభాలకు గురి కావద్దని, నిందితులతో పాటు కేసులో బాధితులు కూడా నేరం చూపినట్లు అవుతుందని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో కోడిపందాలు, పేకాటలపై పూర్తిగా నిషేధించినట్లు ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటువంటి జూద క్రీడలు ఆడిన శిక్షిస్తామని సిపి హెచ్చరించారు. ఈ సమావేశంలో కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, సిఐ ముత్తులింగంతో పాటు పలువు ఎస్సైలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా శతాబ్ది ముగింపు సభ



## ఆటో ర్యాలీలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల

**ప్రజాపక్షం/చింతకాని :** జనవరి18న జరిగే సభకు చింతకాని మండలం నుంచి ఊరువాడ దండులా కదలిరావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి కోరారు.సిపిఐ శతవసంతాల ముగింపు సభ జయప్రధం చేయాలని కోరుతూ చేపట్టిన ఆటో ర్యాలీని ఆదివారం చింతకాని మండలం కేంద్రంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ కమ్యునిజం అజేయమని..మరో వందేళ్ల ప్రజల హృదయంలో కమ్యునిజం నిలిచి ఉంటుందన్నారు. సిపిఐ ఆవిర్బావం నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిందన్నారు.సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలతో పాటు రైతులు , యువజనులు మహిళ , విధ్యార్థి, వ్యవసాయ కార్మిక సమస్యలపై చారిత్రక పోరాటాలు చేసి అపూర్వ విజయాలను సాధించిందన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాం సువర్ణాక్షర లికితమని ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని సాయుధ పోరాటం తెలంగాణ సమాజం పై తీవ్ర ప్రభావం చూపిందని, ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చి జనజీవితంలో గొప్ప మార్పు తెచ్చిందన్నారు. వందేళ్ల సుధీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 18న సాయంత్రం నాలుగు గంటలకు డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో బహిరంగ నిర్వహిస్తున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరానున్నారు. ఈ సభను జయప్రదం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# తీరనున్న సాగునీటి ఇబ్బందులు



**-రేపు మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభం**
**-మంత్రి తుమ్మల ప్రత్యేక కృషి**

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** రఘునాథపాలెం మండలంలో సాగునీటి కష్టాలు తీరనున్నాయి. రైతుల చిరకాల స్వప్నం నెరవేరనుంది. దశాబ్దాలుగా చెంతనే నాగార్జున సాగర్ కాలువ ప్రవహిస్తున్న మండలంలో సాగునీటి ఇబ్బందులు మాత్రం తీరలేదు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం శాసన సభ్యులుగా గెలిచిన తర్వాత రఘునాథపాలెం మండలానికి సాగర్ జలాలను అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. రూ. 66 కోట్లతో ఈ పథకానికి రూపకల్పన చేసి గతేడాది జనవరి 13న వి. వెంకటాయపాలెం వద్ద ఈ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకం ద్వారా మండలంలోని 36 చెరువులకు సాగు, త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. 2400 ఎకరాలకు సాగునీటిని అందించనున్నారు. వి. వెంకటాయపాలెం వద్ద సాగర్ ప్రధాన కాలువ నుంచి మోటార్ ద్వారా నీటిని ఎత్తిపోసి పైపులైన్ ద్వారా మంచుకొండ వద్ద సంపును ఏర్పాటు చేసి అక్కడి నుంచి మండలంలోని పలు చెరువులకు నీటిని సరఫరా చేసేలా పైపులైన్లను ఏర్పాటు చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు. రికార్డు స్థాయిలో ఏడాది కాలంలోనే లిఫ్ట్ ఇరిగేషన్ తొలిదశ పనులు పూర్తయ్యాయి. ఈ పథకం ద్వారా పూర్తి స్థాయిలో మండలంలో 64 చెరువులకు నీటిని అందించనున్నారు. తొలి దశలో 36 చెరువులకు నీటిని అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వి. వెంకటాయపాలెం సాగర్ కాలువ వద్ద విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు లేకుండా 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేశారు. ఈనెల 13న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభం కానుంది.

# కాక రేపుతున్న కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలు..!



**ప్రజాపక్షం/కల్లూరు:** రిజర్వేషన్ నోటిఫికేషన్ రాకముందే 20 వార్డుల్లో ఉత్కంఠ భరితంగా కల్లూరు మున్సిపాలిటీ రాజకీయం కాక రేపుతుంది. పార్టీల మధ్య పొత్తులు పై ఎత్తులు ఏ విధంగా ఉండబోతున్నాయో అనే ఉత్కంఠ భరితం కొనసాగుతోంది. మండలంలో కల్లూరు మండలం పొంగులేటి స్వగ్రామం శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేకత సంతరించుకుంది. తాజా సమాచారం ప్రకారం.. కాంగ్రెస్, టిడిపి, సీపీఐ కలిసి నడిచే అవకాశం ఉందని ప్రజల్లో చర్చలు కొనసాగుతుంది. ఓసీ జనరల్ అయితే ప్రముఖంగా నాలుగైదు పేర్లు వినవస్తున్నాయి. పొత్తులో మిత్రపక్షంగా సిపిఐ కి ఒక వార్డు ఇచ్చే అవకాశం ఉందని చర్చలు కొనసాగుతున్నది. టిఆర్ఎస్ సీపీఎం లతోపాటు, మిగిలిన కొన్ని పార్టీలు కలిసే అవకాశం ఉందని చర్చలు కొనసాగుతున్నవి. కల్లూరు మున్సిపాలిటీలో ఓసి జనరల్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందంటున్నట్లు నాయకుల్లో చర్చలు ఆశావహులు ఆరు పేర్లు ఉన్నట్లు సమాచారం. కల్లూరు మున్సిపాలిటీ ఎన్నిక రసవత్తరంగా జరిగే అవకాశం ఉన్న కూడా మంత్రి సొంత మండలం కావడం పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించడం, ప్రస్తుత ఎమ్మెల్యే మట్టా రాగమయి, మరోవైపు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు సవాల్‌గా మారనుంది. ఈ ఎన్నిక ఓటరుపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించినది. మొదటి మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి పుర పోరుపై 20 వార్డుల్లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి కార్యకర్తలు నాయకుల ద్వారా ఇప్పటికే ప్రచారం చేస్తూ ప్రారంభించారు. మరోవైపు టిఆర్ఎస్ కూడా వైఫల్యాలను ప్రచారం చేస్తున్నారు .కల్లూరు పై స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయిలు మొదటిసారిగా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కంకణం కట్టుకున్నారు.

# ఓపెన్ వాలీబాల్ మహిళల పోటీల్లో ఎస్ఎస్ పాలెం విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా తాన్లా ఫౌండేషన్ నిర్వహిస్తున్న సత్తుపల్లి మండల పంచాయతీల స్థాయి మహిళల ఓపెన్ వాలీబాల్ పోటీల్లో మండల పరిధిలోని సధాశివునిపాలెం జడ్ పి హెచ్ ఎస్ విద్యార్థినిలు సీనియర్ ప్లేయర్స్ పై తలపడి 2వ స్థానం సాధించి రన్నరఫ్ ట్రోఫీతో పాటు రూ.25000/ క్యాష్ అవార్డ్ గెలుచుకున్నట్లు ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు ఆదివారం తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల హెచ్.ఎం కమలకుమారి, ఇంచార్జి హెచ్.ఎం శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.



# ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/చింతకాని :** ప్రజాపక్షం దినపత్రికలో ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలబడుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాపక్షం 2026 క్యాలెండర్‌ను ఆదివారం చింతకాని సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమ్ముల మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు పతనమైపోతున్న ఈ రోజుల్లో విలువలను కాపాడే నిలువుటద్దంగా, అన్యాయాన్ని ప్రశ్నించే పత్రికగా ఈ ప్రజాపక్షం నిలుస్తుందన్నారు. కొత్తపుంతలు తొక్కుతున్న మిడియా రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పుటు చేసుకుంటూ ప్రజాపక్షం ప్రజల పత్రికకా పరిడమిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, చింతకాని మండల కార్యరద్శి దూసరి గోపాలరావు, సాయి, సందీప్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/వైరా:** 199192 విద్యా సంవత్సరంలో వైరా మధు విద్యాలయంలో పదో తరగతి చదువుకున్న పూ ర్వ విదాయర్థులు సుమారు 33 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం వైరా పట్టణంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో అట్టహాసంగా జరిగింది. ఈ సమ్మేళనంలో ఆనాటి మధు స్కూల్ ప్రిన్సిపాల్ మల్లెంపాటి వీరభద్రరావు, ఇతర గురువులు పాల్గొని తమ శిష్యులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ పాఠశాల రోజుల మధు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను శాలువాలతో సత్కరించి వారి అమూల్యమైన బోధనలకు కృతజ్ఞలు తెలిపారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో గురువుల పాత్ర అనిర్వచనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్నేహభావం, అనుబంధం, కృతజ్ఞతలతో నిండిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులందరికి మరుపురాని అనుభూతిని మిగిల్చిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్రా సుధాకర్, అన్నాబత్తుల రమేష్, పొన్నేకంటి వెంకటేశ్వర్లు, రేగళ్ల బ్రహ్మారెడ్డి, పోలా శ్రీనివాసరావు, మంచా వెంకన్న, మరికంటి రాంగోపాల్, కిలారి సురేష్, సంక్రాంతి అనిల్, పువ్వాళ్ళ రామారావు, లంకా సైదులు, చావా అరుణ్, తాల్లూరి సతీష్, గుత్తా లక్ష్మి ప్రసన్న, గాదె సరిత, నిమ్మగడ్డ రాధ, గుంటుపల్లి మల్లికాంబ, ఈదర పుల్లారావు, కొత్తా శ్రీకాంత్, వజినేపల్లి రమేష్, శ్రీనివాస్, మొర్వనేని ప్రవీణ్, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, రేలా విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో ఎన్నికల్లో సిపిఎం పోటీ



**ప్రజాపక్షం/వైరా:** వైరా ముఇన్సపాలిటీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరా రు. వైరా పట్టణ సిపిఎం సుందరయ్య నగర్1, సుందరయ్యనగర్2, మహిళా శాఖల పరిధిలోని పార్టీ సభ్యులు, ముఖ్యుల జనరల్‌బాడీ సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పట్టణ నాయకులు గుడిమెట్ల మోహన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో సిపిఎం కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఇంటి పన్నులు తగ్గించాలని, అన్ని వార్డుల్లో డ్రైనేజీ, వీధిలైట్లు, అంతర్గత రోడ్లు తదితర స్థానిక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిలా లకమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు రజిత, షేక్ నాగుల్‌పాషా, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, భూక్యా విజయ, మాడపాటి సుజాత, పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, మందడపు రామారావు, బండారు రామారావు, సంక్రాంతి భాస్కర్‌రావు, మాదినేని శ్రీనివాసరావు, మాడపాటి వెంకటేశ్వరరావు, మాడపాటి రామారావు, దోసపాటి పుల్లయ్య, పూనాటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 58 సంవత్సరాల తర్వాత కలయిక

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని బైపాస్‌రోడ్‌లో గల రాంలీల ఫంక్షన్‌హాల్‌లో నయబజార్ స్కూల్‌లో 1972లో పదవతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అది కూడా 58 సంవత్సరాల తర్వాత నిర్వహించడం అభినందనీయంగా నిలిచింది. చాల సంవత్సరాల తర్వాత ఒకరినొకరు చూసుకున్న మిత్రులు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమ విద్యను బోధించిన ముగ్గురు ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన కోలాటాలు ప్రత్యేక ఆకర్షగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు గ్రామంలో ఏడురోజుల పాటు ఖమ్మం డిఆర్ఎస్ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ఆదివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు హాజరై వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, ఉప సర్పంచ్ జి. అరవింద్, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పిఓలు భాస్కర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో మండల దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం అంకమ్మతల్లి ఆలయ ప్రాంగణం దగ్గర ఉన్న సిపిఎస్ స్కూల్ గ్రౌండ్ నందు హరి హర ఫౌండేషన్ ఛైర్మన్, ఆధ్యాత్మిక విద్యావేత్త మారగాని శ్రీనివాసరావు, శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో వెంకటరమణతో కలిసి లాంఛనంగా వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రామంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, క్రీడలు యువతకు మానసిక ఉల్లాసాన్ని శారీరక ధృఢత్వాన్ని పెంచడానికి ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ఆదివారం నాటికి 40 టీమ్‌లు వారి పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని, రెండు రోజుల్లో మరిన్ని టీంలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామారావు, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ అశోక్, మాజీ జిసిసి మేనేజర్ సుగ్గల నరసింహారావు, చెన్నారావు, పెద్దారపు నాగరాజు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గినేని శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన దుగ్గినేని శ్రీనివాసరావు గత ఐదు సంవత్సరాలు కారేపల్లి సొసైటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు నిర్వహించారు. గత 15 రోజుల క్రితం పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా ఆదివారం గేటు కారేపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ పూసం ఎల్లయ్య, నూతన పాలక మండలి, పంచాయితీ కార్యదర్శి అనూష ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల గ్రామస్తులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రైతులకు ఎంతో ఎనలేని సేవ చేశారని ఆయన ఇంకా ముందు ముందు అత్యున్నతమైన పదవులు పొంది, ప్రజా సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నూతన పాలక మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/కారేపల్లి :** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసంబరాలు గ్రామ పంచాయితీ కార్యదర్శి కె అనూష, సర్పంచ్ పూసం ఎల్లయ్య, పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, ఎర్రబోడు గ్రామ పంచాయితీ సెక్రటరీ రాజేశ్వరిలు హాజరైనారు. ముందుగా భోగి మంటలు వేసి గ్రామంలో చెడు పోయి అంతా కొత్త పాలక మండలి ఆధ్వర్యంలో శుభాలు జరగాలని వారు కోరారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళామణులు, యువత పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కొత్త పాలక మండలి గేట్ కారేపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు, గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుతపయ్య, గ్రామ పెద్దలు, యువతీ, యువకులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో లీనమైన రాజుపేట సర్పంచ్ మహేష్



**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని రాజుపేట గ్రామ సర్పంచ్ బానోత్ మహేష్ అభివృద్ధి పనుల్లో లీనమైనాడు. ఇటీవల కాలంలో గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా ఎన్నికైన మహేష్ వెంటనే ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామంలో వీధిలైట్లపై దృష్టి పెట్టి అనేక వీధిలైట్లను ఏర్పాటు చేయగా, ఆ తర్వాత అంగన్వాడి విద్యార్థులకు యూనిఫాం పంపిణీ అనంతరం గ్రామ పెద్దలతో సన్మాన కార్యక్రమం, ఆ తర్వాత శనివారం నాడు గ్రామంలో పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మురుగు కాలవలను శుభ్రం చేయిస్తూ నిత్యం గ్రామ ప్రజలకు అభివృద్ధి పనులు చేయించడంలో లీనమై ఉండటంతో పువ్వు పుట్టగానే పరిమలిస్తుందన్న భావన ప్రజల్లో నుండి వస్తున్న మాటగా గ్రామ ప్రజలు మహేష్ పనులను పట్టి తాను ప్రజల కోసం మమేకమై పని చేస్తున్నాడని గ్రామ ప్రజలు చెప్తున్నారు. రాజుపేట గ్రామ పంచాయితీలో పారిశుద్య కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ మహేష్, ఉపసర్పంచ్ సోలిపురం ప్రభాకర్‌రెడ్డి, గ్రామ ప్రజలు వెంకన్న, కిన్నెర నర్సయ్య, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళామణులకు ముగ్గుల పోటీలు

**- ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ పరిధిలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు ముందు దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, ఏఐవైఎఫ్, మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ పర్యవేక్షణలో నిర్వహించే ముగ్గుల పోటీలు ఆదివారం కన్నులు పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్భిన్లను సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మహిళలలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు అమరజీవి కామ్రేడ్ దండి భాస్కర్ ముగ్గుల పోటీలకు అంకురార్పణ చేశారన్నారు. అలాగే ప్రజలందరినీ ఐక్యంగా ఉంచగలిగే వేదికగా నిలుస్తుందని ఎలాగైతే భావించారో అది ఈ రంగవల్లుల సాక్షిగా నిజమైందన్నారు. ఇంత పెద్ద ఎత్తున హాజరై మహిళ మణులతో తోడ్పాటుతో విజయవంతంగా కొనసాగుతుండటం గర్వనీయంగా పేర్కొన్నారు. ఇదేవిధంగా ముమ్ముందు కూడా మహిళల సహాయ, సహకారాలు, ప్రోత్సాహం ఉండాలని ఆకాంక్షించారు. కాగా అట్టహాసంగా నిర్వహించిన పోటీలకు సుమారు 1500మందికి పైగా మహిళ మణులు హాజరై రంగరంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా మహిళలు చైతన్యాన్ని కలిగించేలా గీసిన ముగ్గులు ఆలోచింప చేశాయి. న్యాయ నిర్ణయేతలుగా ఖమ్మం జిల్లా కోర్ట్ లాయర్‌లతో పాటు రిటైర్డ్ టీచర్లు, ప్రస్తుత టీచర్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, 28,29,30 డివిజన్ల కార్యదర్శులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చచ్చిన కోళ్లతో వ్యాపారం..!

**-ప్రజల ప్రాణాలతో చెలగాటం**
**-విషతుల్యమవుతున్న జలాలు**
**-రోగాల బారిన పడుతున్న ప్రజలు**








**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో చేపల పెంపకం ఉపాధిగా నిలుస్తున్న వేళ, అదే రంగాన్ని అడ్డుపెట్టుకుని చచ్చిన కోళ్లను చేపలకు మేతగా వేయడం అనే అత్యంత ప్రమాదకర ధోరణి వెలుగుచూస్తోంది. ఇది కేవలం అక్రమ వ్యాపారమే కాకుండా, ప్రజారోగ్యంపై ప్రత్యక్ష దాడి చేస్తుందని పర్యావరణ వేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రా నుంచి తెలంగాణకు మాఫియా మార్గంగతంలో ఆంధ్రప్రదేశ్‌లో బట్టబయలైన కోడి వ్యర్థాల మాఫియా ఇప్పుడు తెలంగాణలోకి చొరబడినట్టు ఆరోపణలు ఉన్నాయి. సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లోని చెరువులను వేలం ద్వారా దక్కించుకున్న ఓ ముఠా,చేపల పెంపకంలో చచ్చిన కోళ్లను మేతగా ఉపయోగిస్తూ లాభాల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్యానికి పెను ముప్పుచచ్చిన కోళ్లలో ఉండే సాల్మొనెల్లా, ఈ కోలి, క్యాంపిలోబాక్టర్ వంటి బ్యాక్టీరియా నీటిలోకి చేరితే చెరువుల నీరు కలుషితం అవ్వటమే కాకుండా చేపలలో విషపూరిత అవశేషాలు చేరే ప్రమాదం పెరుగుతుందని,ఆ నీటిని వినియోగించే గ్రామాల ప్రజల్లో జ్వరాలు, చర్మవ్యాధులు, జీర్ణకోశ సమస్యలు పెరుగుతాయని, పశువులు, మూగజీవాలు సైతం అనారోగ్యాల బారిన పడి మృతి చెందే అవకాశం ఉందని వైద్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనం పట్టుబడినా కేసు ఎందుకు లేదు. ఇటీవల తల్లాడ మండలం శివార్లలో పాయపూర్ స్టేజీ సమీపంలో గల వే బ్రిడ్జి వద్ద చచ్చిన కోళ్లను భారీగా తరలిస్తున్న ఏపి 39యూఎల్ 6567 బొలేరో వాహనాన్ని కొందరు యువకులు అడ్డుకుని ఇదేమిటి , ఎక్కడికి తరలిస్తున్నారు అని సదరు డ్రైవర్ ను ప్రశ్నించగా "చెరువులో చేపలకు అహారంగా వేయటానికి" తీసుకెళ్తున్నామన్న సమాధానంతో ఆగ్రహించిన యువకులు 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. శుక్రవారం అర్ధరాత్రి స్టేషన్ కు వెళ్ళిన వాహనం ఎటువంటి కేసు నమోదు కాకుండా చివరికి చచ్చిన కోళ్ళను పూడ్చమని ఆదేశించకుండా శనివారం మధ్యాహ్నం కొందరు రాజకీయ నాయకుల సిఫార్స్ తో విడిచిపెట్టారు. మరింత దారుణం ఏమిటంటే ఆ కోళ్లను తర్వాత కల్లూరు మండలంలోని ఓ చెరువులో చేపల ఆహారంగా వేసినట్టు సమాచారం. ఇది చట్ట అమలు వైఫల్యానికి నిదర్శనం కాకపోతే ఏమిటిని పర్యావరణ వేత్తలు ప్రశ్నిస్తున్నారు.

### చట్టాలున్నా అమలు ఎక్కడ..?

మృత జంతు వ్యర్థాల రవాణా, వినియోగం నియంత్రిత, నిషేధిత చర్యలు పశుసంవర్ధక, మత్స్య, కాలుష్య నియంత్రణ నిబంధనలు స్పష్టంగా ఉన్నా అవి పేపర్లకే పరిమితం కావటం మాఫియాకు అండగా మారుతుంది. చెరువుల నిర్వహణ, మేత నాణ్యతపై మత్స్యశాఖ తనిఖీలు లేకపోవటం, ప్రజల ఫిర్యాదులు ఉన్నా కేసు నమోదు కాకపోవటం పలు అనుమానాలకు తావిస్తుంది.కాలుష్య నియంత్రణ మండలి నీటి నమూనాల పరీక్షలు జరపి చెరువులో జలాలపై జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు తక్షణమే బాద్యులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. ఈ విషయంపై తల్లాడ ఎస్ఐని ప్రజాపక్షం తల్లాడ ప్రతినిది ఫోన్ లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చెయ్యలేదు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సిబిఎస్ఈ ఆధ్వర్యంలో శిక్షణ






**ప్రజాపక్షం/వైరా:** సిబిఎస్ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయవాడ వారి ఆధ్వర్యంలో న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో తరగతి గది నిర్వహణ అంశంపై శిక్షణ కార్యక్రమం రెండు రోజులపాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, సిబిఎస్ఈ బోర్డు ట్రైనర్స్ ఎన్‌వికె.ప్రసాద్, పూర్ణాదేవి శ్రీవాత్సవ ఈ శిక్షణా కార్యక్రమంలో తరగత గది . ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.భూమేష్‌రావు, సిబిఎస్ఈ బోర్డు ట్రైనర్ ఎన్‌వికె.ప్రసాద్, పూర్ణాదేవి, శ్రీవాత్సవ, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిపిఐనేత చుండూరి ముత్తయ్య మృతి

**- నివాళులర్పించిన కూనంనేని**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు చుండూరి ముత్తయ్య(75) గుండెపోటుతో ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కడదాకా కమ్యూనిస్టుగా కొనసాగిన ఆయన జీవితనం ఆదర్శనీయమన్నారు. అటువంటి గొప్ప సిద్ధాంతకర్తను కోల్పోవడం సిపిఐ పార్టీకి తీరనిలోటుగా పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. కాగా చుండూరి ముత్తయ్య మరణవార్త తెలుసుకొని, సిపిఐ కార్యకర్తలు, అభిమానులు కన్నీటి పర్యాంతమయ్యారు. తమ ఎర్ర సూరీడిని కోల్పోయమని ఆవేదన వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంత్‌రావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యరవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ పాలేరునియోజకవర్గ నాయకుడు లింగా వెంకటనారాయణ(మేనల్లుడు), జిల్లా కాంగ్రెస్ నాయకుడు మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య, తుమ్మల శ్రీను, కుమారుడుకోడళు చుండూరి కృష్ణ, సృజన(సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.


# అర్థవంతమైన మార్పు కోసమే సిఎస్ఆర్ సమ్మిట్

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల్లో అర్థవంతమైన మార్పు కోసమే సిఎస్ఆర్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సమ్మిట్ నిర్వహించేందుకు అనువైన ప్రదేశాలను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవన్, సారపాకలోని కళాభారతి భవనాన్ని పరిశీలించిన ఆయన ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవన్‌లోనే సమ్మిట్ నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేరెన్నిక గల 15 కార్పోరేట్ సంస్థలు ఈ సమ్మిట్‌కు హాజరు కానున్నాయని చెప్పారు. కేవలం స్వల్ప కాలిక ప్రయోజనాలే కాకుండా సమాజం కోసం దీర్ఘ కాలిక, స్థిరమైన ప్రభావాన్ని తీసుకురావడానికి అంత ఆకలిసికట్టుగా పనిచేయాలని, ఇందు కోసం కార్పోరేట్, సిఎస్ఆర్ నాయకులు, పాలసీ మేకర్స్, డెవలప్మెంట్ పార్ట్‌నర్స్ హాజరై తమ ఆలోచనలు పంచుకోవాలన్నారు. ఇక్కడి వచ్చే సిఎస్ఆర్ సమ్మిట్ ప్రతినిధులు గిరిజన సంస్కృతి, గ్రామీణ వాతావరణాన్ని ఆస్వాదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిసి డిజిఎం చంగల్ రావు, టిపి శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, పోశాలు, అఖిల్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీనివాసగిరిపై వైభవంగా నృసింహ సుదర్శన హోమం



**ప్రజాపక్షం/పాల్వంచ :** కొత్తగూడెం కార్పోరేషన్ పాల్వంచ డివిజన్ పరిధి శ్రీనివాసకాలనీలో గల శ్రీనివాసగిరి (గుట్ట)పై వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం భక్తసమాజ మండలి ఆధ్వర్యంలో ఆదివారం నృసింహస్వామి మహా సుదర్శన హోమం అంగరంగ వైభవంగా, వైభవోపేతంగా నిర్వహించారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థలశుద్ధి కోసం 50 మంది రుత్విక్కులు, ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్‌కుమార్ శర్మ, అర్చకులు ఫణిరాజాచార్యులు నేతృత్వంలో గుట్టపై ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో 36 హోమగుండాలు, 126 జంటలు, ఒక ప్రధాన హోమగుండంతో పండితుల వేదమంత్రోచ్ఛారణల నడుమ ఆద్యంతం గోవింద, గోవిందా అంటూ వైభవంగా హోమాన్ని నిర్వహించారు. హోమంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి శేషవస్త్రం, డాలర్‌ను అందజేశారు. అనంతరం మార్చి 14 నుండి జరిగే శ్రీదేవి, భూదేవి, శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు సంభంధించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. హోమం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సంక్రాంతి పర్వదినం సంధర్భంగా వచ్చిన సెలవుల కారణంగా పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు 1600 మెట్లు ఎక్కి స్వామి వారిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసగిరి వెంకటేశ్వర స్వామి సేవాట్రస్ట్ చైర్మన్‌కొత్త వెంకటేశ్వర్లు, కోశాధికారి సబెల్ల గోవింద రెడ్డి, కేటిపిఎస్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ గడ్డం శ్రీనివాసరావు, ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణాచారి, దేవాలయ భక్తసమాజ మండలి గౌరవ సలహాదారులు వంకదార నరసింహ కుమార్, అధ్యక్ష, కార్యదర్శులు ఊకె భద్రయ, తాటికొండ శ్రీలత, కోశాధికారి పిట్టా లక్ష్మిరెడ్డి, మహిళా కమిటి అధ్యక్షులు అనూష, కార్యదర్శి రేనాటి స్రవంతి, సేవాదళ్ అధ్యక్షులు కొండ్రు శివ, కార్యదర్శి పర్సక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తీరు మారిన గోవుల రవాణా..!

**-అక్రమ రవాణాను అడ్డుకునేది ఎవరు?**



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో ఇటీవల కాలంలో మండల రహదారి పశువుల అక్రమ రవాణాలకు అడ్డగా మారింది. రవాణాదారులు పశువులను అక్రమంగా రవాణా చేస్తూ అడ్డదారిన సంపాదిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన గ్రామాల మీదుగా రవాణా చేయడం వలన వాహనాల వేగానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. మితిమీరిన వేగంతో రాత్రి వేళల్లో అడ్డువచ్చిన చిన్న జంతువులను మనుషలను సైతం గుద్దుకుంటూ వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అసలు ఈ వామనాలకు అనుమతులు ఉన్నాయా... లేవా.. అక్రమ రవాణాకు ఉపయోగించే వాహనాలకు గూడ్స్ సరఫరా చేయుటకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. ఇటువంటి వాహనాల్లో పశువుల రవాణా చేస్తున్నారు వాటిని సైతం వాహనం చిన్నదైనా పశువులను మాత్రం అధిక సంఖ్యలో ఎక్కించి పశు హింసకు కారకులవుతున్నారు. ఇదంతా ఒక విషయం అయితే మరొక విషయం ఈ వాహనాలకు వెనుక భాగంలో ఎటువంటి నెంబర్ ప్లేట్లు ఉండవు జంతువులకు గాలి రాకుండా కనిపించకుండా చుట్టూ రేకుతో మూసివేసి కొత్త తరహాలో తీరు మార్చుకొని అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. అక్రమ పశువుల రవాణా విషయంలో ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై దాడికి పాల్పడుతున్నారు. ఈవిషయంలో సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వాహనాలకు నెంబర్ ప్లేట్లను తప్పని సరి చేయాలని, అటు పశువులకు గాని ఇటు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు




**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** పేకాట, కోడి పందేలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పి రోహిత్ రాజ్ అన్నారు. ఇందు కోసం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిరంతరం వాహన తనిఖీలు, సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన ప్రదేశాలలో గస్తీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుగా గల పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామన్నారు. పట్టుబడిన నిందితులపై చట్ట పరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## టెట్ పరీక్ష ప్రశాంతం

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** జిల్లాలో ఆదివారం నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొదటి దఫా 100 మంది పరీక్ష రాయాల్సి ఉండగా కేవలం 89 మంది మాత్రమే హాజరయ్యారు. రెండో విడతలో వంద మందికి గానూ 88 మంది పరీక్ష రాశారు. అభ్యర్థులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన భద్రత నడుమ పరీక్ష విజయవంతమైనట్లు కలెక్టర్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**ప్రజాపక్షం/భద్రాచలం :** సేవే లక్ష్యంగా, సమాజ హితమే ప్రధానంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. పట్టణంలోని కమ్మ సేవా సమితి సత్రంలో కార్యవర్గ సభ్యులు అమృతపల్లి కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ ఆధ్యక్షునిగా చల్లగుళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శిగా భూక్యా రంజిత్ నాయక్, కోషాధికారిగా గుంట్టముక్కల భరత్ కుమార్ ఎంపికయ్యారు. వీరితో పాటు పలువురు నూతన సభ్యులు సైతం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్ష,కార్యదర్శులు చల్లగుళ్ల నాగేశ్వరరావు, భూక్యా రంజిత్ నాయక్‌లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ జిల్లాలోనే ఉత్తమ క్లబ్‌గా నిలిచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలతో పాటు సమాజ హితాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా వైద్య చికిత్సల నిమిత్తం రూ.40వేలు అందించామని, రాబోయే రోజుల్లో పేద విద్యార్థులకు సహాయం, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలం స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకలను హర హర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం నందు సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి, విశిష్ట అతిథులుగా సర్కిల ఇన్స్పెక్టర్ జూలూరుపాడు డి శ్రీలక్ష్మి, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, తహసీల్దార్ గంటా ప్రతాప్ పాల్గొంటారని, గ్రామంలోని ప్రజలందరూ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా హరి హర ఫౌండేషన్ ఛైర్మన్ మారగాని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమానంతరం స్వామి వివేకానంద చరిత్ర కలిగినటువంటి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయబడుతుందని, అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పత్రిక ముఖంగా కోరారు. ఈకార్యక్రమంలో హర హర ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ కుంజా వినోద్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. పాల్వంచకు చెందిన ఓ ప్రైవేటు ఆసుపత్రి సహకారంతో ఈ దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని సర్పంచ్ కుంజా వినోద్ ప్రారంభించారు. ప్రముఖ దంత వైద్యురాలు చైతన్య ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదెగోని జగదీష్, మరిది నాగు, కోమల్ల దుర్గప్రసాద్, కూరం రామకృష్ణ, పెనుబెల్లి వెంకటేష్, మీడియం నారాయణ, సోయం బోడప్ప, సిహెచ్ రామ చారి, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్‌లు పంపిణీ









**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంఓలని ఐదు మండలాలకు చెందిన 264 మంది ముస్లీం మైనారిటీ మహిళ లబ్దిదారులకు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆదివారం కుట్టుమిషన్‌లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముస్లీం మైనారిటీ అభివృద్ధి సంక్షేమం కోసం పెద్ద పీఠ వేస్తుందని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి దీవించిన అందరికి ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుంది. కాబట్టి ప్రజలు కాంగ్రెస్ పార్టీని దీవించాలని, మైనార్టీ సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, స్నేహభావంగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమానభావంతో పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రైతుభీమా మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలందరికి నాయకత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపాల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, దాసరి దానియేలు, పమ్మి అశోక్, పొదిల హరినాథ్, రాంపూడి రోశయ్య, కట్ల సంతోష్, వీరంశెట్టి సీతారాములు, పల్లపు కొండలు, బత్తుల గీత, ఐదు మండలాల ఎంపిడివోలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకుడు సీతయ్య మృతి





**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకుడు రెడ్డెబోయిన సీతయ్య (71) ఆదివారం మృతిచెందారు. చింతకాని మండలం కోదుమూరు గ్రామానికి చెందిన సీతయ్య ఆది నుంచి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన నాయకునిగా పనిచేశారు. వారి కుటుంబం మొత్తం సిపిఐకి అంకితమై పనిచేసింది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీ తరుపున పోరాటం చేశారు. ఒక అక్రమ కేసులో వీరికి జీవిత శిక్ష పడిన కమ్యూనిస్టు పార్టీతోనే తమ అనుబంధాన్ని కొనసాగించారు. సీతయ్య అనేక సార్లు ప్రజా ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లారు. ఆయన మృతి పట్ల సిపిఐ ఖమ్మం జిల్లా సమితి తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపింది. సీతయ్య మృతివార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, నగర నాయకులు ఎస్‌కె సైదా, జ్వాలా నర్సింహారావు తదితరులు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మెగా వైద్య శిబిరం విజయవంతం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. స్వర్గీయ కాటంనేని ముత్తయ్య ద్రౌపది ల జ్ఞాపకార్థం కాటంనేని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరిసర గ్రామ ప్రజల నుంచి ప్రజలు హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్ లు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యనిపుణులు తోపాటు సర్పంచ్ కాటమనేని విజయలక్ష్మి , ఉప సర్పంచ్ పైళ్ల రాధాకృష్ణ తో పాటు గ్రామ కార్యదర్శి జొన్నలగడ్డ లక్ష్మ ణరావు తదితరులు పాల్గొన్నారు.

# 12న దుకాణములు బహిరంగ వేలం

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని శ్రీ కాశ్మీర దేవర మహా క్షేత్ర దేవాలయ ప్రాంగణంలో శివరాత్రి సందర్భంగా పలు రకాల దుకాణములు నిర్వహించుటకు వేలంపాట నిర్వహించబడుతుందని మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్ తెలిపారు. ప్రాంగణంలో శివరాత్రి సందర్భంగా లడ్డు ప్రసాదం, మిఠాయిలు, కొబ్బరికాయలు, పార్కింగ్, కొబ్బరి చిప్పలు ప్రోగు చేయుట, ఎగ్జిబిషన్ పలు రకాల దుకాణంల నిర్వహించుట కొరకు వేలంపాట 12వ తేదీ సోమవారం ఉదయం నుంచి నిర్వహించబడుతుందని కావున ఆసక్తి కలిగిన వారు ధరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని మేనేజర్ తెలిపారు.

# గొల్లపూడి ప్రగతి పథంలో మరో ముందడుగు

**నూతన సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**





**ప్రజాపక్షం/వైరా:** వైరా సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా గొల్లపూడి పంచాయతీ పాలకవర్గం అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా ఆదివారం గ్రామంలోని ప్రధాన పుర వీధుల్లో అంతర్గత రహదారుల ఆధునీకరణకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ మేడూరి రామారావు, ఉప సర్పంచ్ ఈలప్రోలు వెంకటప్పయ్య సంయుక్తంగా కొమరనేని కోటేశ్వరరావు ఇంటి నుంచి బిలివర్ చర్చి వరకు నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.

**ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం**

చాలాకాలంగా ఈ వీధిలోని రహదారి అస్తవ్యస్తంగా మారి, వర్షాకాలంలో బురదమయంగా తయారవుతుండటంతో స్థానికులు, బిలివర్ చర్చి క్రైస్తవ సోదరులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ప్రత్యేక నిధులను కేటాయించి నాణ్యమైన సిమెంటు రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు.

**నాణ్యతే ప్రామాణికం-సర్పంచ్ మేడూరి రామారావు**

శంకుస్థాపన అనంతరం సర్పంచ్ మేడూరి రామారావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడమే మా మొదటి ప్రాధాన్యత కేవలం రోడ్లు వేయడమే కాకుండా, అవి దశాబ్దాల పాటు మన్నికగా ఉండేలా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించాం. గ్రామస్థులు కూడా పనుల పర్యవేక్షణలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక 6వ వార్డు మెంబర్ బత్తిన లక్ష్మయ్య, మరో వార్డు మెంబర్ బంకా బాబు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు షేక్ సైదా, మిట్టపల్లి సతీష్, ముత్తారపు డేవిడ్, శాఖమూడి లోకేశ్వరరావు, దండేల ప్రసాద్, గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, గ్రామ యువకులు, తెరాల రాజేష్, గూడపాటి నవీన్, మద్దిరాల లక్ష్మీనారాయణ, మిడిదిడ్డి నవీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ముఖచిత్రం మారబోతుంది



**ప్రజాపక్షం/వైరా:** దేశవ్యాప్తంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ గ్రామీణ పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపేందుకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ రోజ్‌గార్ ఔర్ ఆజీవిక మిషన్(గ్రామీణ్) విబిజిరామ్ జి అధినియమ్, 2025 చట్టం విప్లవాత్మకమైందని బిజెజి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం వైరాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికసిత్ భారత్-రోజ్‌గార్ ఔర్ ఆజీవిక మిషన్(గ్రామీణ్) విబిజి.రామ్‌జి అధినియమ్, 2025పై మాట్లాడారు. దశాబ్దాలుగా ఉపాధి హామీ పథకంలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ, అన్నదాతకు, కూలికి ఇబ్బంది లేకుండా రూపొందించిన ఈ చట్టంపై కాంగ్రెస్ సహాయ ప్రతిపక్షాలుచేస్తున్న విషప్రచారాన్ని ఆయన తీవ్ర స్థాయిలో తిప్పికొట్టారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, నల్గొండ, జిల్లా ఇంచార్జి సన్నీ ఉదయప్రతాప్, నాయకులు ఇవి.రమేష్, మందడపు సుబ్బారావు, మనుబోలు వెంకటకృష్ణ, సైదేశ్వరరావు, మేకల నాగేందర్, ఆర్‌విఎస్.యాదవ్, బోయల వెంకట్, చిన్ని కృష్ణ, కళ్యాణ్, వరదరాజు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# నేస్తం వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మండలస్థాయి క్రికెట్ పోటీలు



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి హైస్కూల్‌లో నేస్తం వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించడం జరిగింది. ఈ పోటీలో వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను గత పది సంవత్సరాల నుండి నేస్తం ఫౌండేషన్ వారు ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మొదటి బహుమతిని కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మైహిపాల్ దంపతులు మరియు చెన్ను వెంకటరమణ ఉప సర్పంచ్ , రెండవ బహుమతిని మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ , మూడో బహుమతి జోతుల వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు విజయ్, శివ సోదరులు, కూసుమంచి ధావత్ హోటల్ ప్రొప్రైటర్ కుమార్ మాన్ ఆఫ్ ది సరీస్, బుర్ర వీర స్వామి జ్ఞాపకార్థం బెస్ట్ బౌలర్ అవార్డు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కృష్ణవేణి చెన్న మోహన్‌రావు(మాజీ సర్పంచ్), చెన్ను వెంకటరమణ ఉపసర్పంచ్ వారు పాల్గొని మాట్లాడుతూ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు చిలకల నాగార్జున, సభ్యులు శివ, విజయ్, వెంకటేష్, జ్యోతుల శివ, డి సురేష్, ఉపేందర్ మీరంతా కలిసి మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని తెలియజేస్తూ ఈ క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నేస్తం అధ్యక్షులు నాగార్జున మాట్లాడుతూ ఈ క్రీడల ద్వారా వచ్చిన నగదును పేద విద్యార్థుల సహాయం కోసం నేస్తం ఫౌండేషన్ వినియోగించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మరిన్ని గ్రామాల క్రీడాకారులు పాల్గొనాలని తెలియజేశారు.

# జానపద సాంస్కృతిక కళా సంపద ఎంతో గొప్పది



**ప్రజాపక్షం/భద్రాచలం :** తరతరాలుగా ప్రజల జీవితాలతో పెనవేసుకున్న జానపద సాంస్కృతిక కళా సంపద ఎంతో గొప్పదని ప్రముఖ సంఘ సేవకులు తాళ్లూరి పంచాక్షరయ్య, పాకాల దుర్గా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక కమ్మ సత్రంలో జానపద సంక్రాంతి కళా సంబురాలు, సాహిత్య సాంస్కృతిక వేదిక, తెలుగు కళా రత్నాలు, సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన వారు మాట్లాడారు. కళల మన దేశ సంపదని, భారతీయ సంస్కృతిలోఓ భాగమని అన్నారు. కళలను ప్రదర్శిస్తూ సమాజానికి మంచిని పంచే కళాకారులు ఉత్తములని చెప్పారు. అనంతరం పలువురు కళాకారులకు విశిష్టసేవా పురస్కారాలను అందజేయగా మరి కొందరికి నాట్యరత్న ధృవీకరణ పత్రాలు అందించి చిరుసత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ల భూపతిరావు, తిప్పన సిద్దులు, బూసిరెడ్డి శంకర్ రెడ్డి, కవి పోలీస్ ప్రసాద్, తులసీదాస్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పంజా విసురుతున్న మాంజా..!



- ప్రాణాల మీదికి తెస్తున్న మాంజా దారాలు
- గాల్లో నిబంధనలు
- చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక
- విస్తృత తనిఖీలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** బడులకు సంక్రాంతి సెలవులు కావడంతో పిల్లలంతా గాలిపటాల సందడిలో మునిగి తేలుతున్నారు. సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ వచ్చిందంటూ ఎగిరి గంతేస్తుంటారు. మార్కెట్లో ప్రస్తుతం గాలిపంటాలు, చరకాలు,దారాలు, మాంజాలు పెద్ద ఎత్తున అందుబాటులోనికి వచ్చాయి. ప్రధానంగా చైనా నుండి దిగుమతి అవుతున్న చైనా మాంజా కూడా రహస్య విక్రయాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కొక్క గాలిపటం లేటు రూ.20నుండి రూ.200 వరకు పలుకుతోంది.

### మాంజాతో ఇబ్బంది...

ప్రస్తుతం మార్కెట్లో చైనా ఉత్పత్తులు రాజ్యమేలుతున్నాయి. ప్రస్తుతం పరిస్థితుల్లో గాలి పటాలతో పాటు వాటిని ఎగురవేసేందుకు వినియోగించే మంజాలు కూడా చైనావే కావడం విశేషం. ఈ గాలిపటాలను ఎగురవేసేందుకు వాడే మాంజా అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ మాంజాతో ఆకాశంలో ఎగిరే పక్షులతో పాటు మనుష్యులకు కూడా ప్రాణ సంకటంగా మారింది. ఈ మాంజాను నైలాన్ దారంతో తయారు చేస్తారు. దీనిని తయారీకి సీసం, గాజుపొడి, ప్లాస్టిక్ మిశ్రమాన్ని పూస్తారు. దీంతో దారం తెగనంత గట్టిగా మారుతుంది. గాలిపటం ఎగురవేసే క్రమంలో పక్షుల రెక్కలకు తగిలి తెగిపడటంతో ప్రాణాలు కోల్పోతున్నాయి. వాహన దారులు, పాదచారుల మెడలకు తట్టుకుని తెగిపోతున్నాయి. చిన్న పిల్లల మెడలకు పెద్దఎత్తున లోతైనా గాయాలు అవుతున్నాయి. గత మూడేళ్లుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలువురు మాంజా ప్రమాదాల భారిన పడి ఆస్పత్రుల పాలయ్యారు.

### గాల్లో నిబంధనలు...

చైనా మాంజాను ప్రభుత్వం నిషేదించింది. చైనా మాంజా విక్రయించినా, కొనుగోలు చేసినా చట్టరిత్యా చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తూనే ఉన్నారు. పోలీసులు వ్యాపారులకు పలు సూచనలు, సలహాలు చేసినప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా చైనా మాంజాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు దుకాణాల్లో సోదాలు చేశారు. మరో ప్రక్క విద్యుత్ వైర్లపై గాలిపటాల మాంజాలు చిక్కుకున్నా, వైర్లు తెగి పడినా వాటిని ముట్టుకోకుండా విద్యుత్ శాఖ టోల్ ఫ్రి నెంబర్ 1912కి కాల్ చేసి చెప్పాలని ఆ శాఖ అధికారులు సూచిస్తున్నారు. చైనా మాంజాల వల్ల ప్రణాలకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉండటంతో పిల్లలు చైనా మాంజాలను వినియోగించకుండా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలి. వీధుల్లో ఉండే పెద్దలు సైతం పిల్లలకు మంచి చెడులు వివరిస్తూ ఇతరులకు ఇబ్బందులు తలెత్తకుండా నడుచుకోవాలని సూచనలు చేయాలని పలువురు అంటున్నారు.

### చైనా మాంజాలు వాడితే చర్యలు : ఎస్పి



చైనా మాంజాల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గాల్లో ఎగిరే ప క్షులకు, వాహన, పాదా చారుల మెడలకు చుట్టుకుని గాయాలు అవుతున్నాయి. ఒక్కొక్క సారి ప్రాణాలు సైతం పోయే ప్రమాదం ఉంది. చైనా మాంజా అమ్మకాలు,విక్రయాలు చట్టరిత్యా నేరం. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

# ఏజెన్సీలో పెద్ద పులుల టెన్షన్



- జిల్లా అడవుల్లో సంచరిస్తున్న టైగర్స్
- నాలుగేళ్ల తర్వాత మళ్లీ భయం.. భయం
- అడవుల్లో నిఘా నేత్రాలు
- 19 నుండి అటవీ జంతువుల గణన

**ప్రజాపక్షం/భద్రాచలం :** పెద్ద పులుల టెన్షన్ జిల్లాలో మళ్లీ మొదలైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభయారణ్యంతో పాటు దట్టమైన అటవీ ప్రాంతం ఉంది. చాలా వరకు గ్రామాలు అటవీ ప్రాంతాల్లోనే ఉంటాయి. ఇలాంటి ఏజెన్సీ అడవుల్లో పెద్ద పులుల సంచారం పెరుగుతుండటంతో అటవీ ప్రాంతాల్లో భయం మొదలైంది. ఇప్పటికే జిల్లాలోని మణుగూరు, పినపాక అటవీప్రాంతాల్లో ఓ పులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు చెబుతున్నారు. తాజాగా మరో రెండు పులులు జిల్లా అడవుల్లోకి ప్రవేశించినట్లు ఆశాఖ భావిస్తోంది. మహారాష్ట్ర ప్రాంతంలో అధికంగా ఉండే పులులు, వాటి పిల్లలు ఒక ప్రాంత నుండి మరో ప్రాంతానికి వలసలు పోతుంటాయి. ప్రధానంగా మగ పులి పిల్లలు పెద్దవి అయిన తర్వాత సొంతంగా జీవనాన్ని సాగించేందుకు ఇతర ప్రాంతాల్లో సంచరిస్తు వందలాది కిలోమీటర్లు ప్రయాణిస్తుంటాయి. ఇలాంటి క్రమంలో మహారాష్ట్ర అడవుల గుండా కామారెడ్డి మీదుగా ములుగు జిల్లా ద్వారా ఒక పులి, భూపాలపల్లి వైపు నుండి మరో పులి జిల్లా అడవుల్లో సంచరిస్తున్నట్లు కాలి గుర్తుల ఆధారంగా అటవీ అధికారులు ధృవీకరించినట్లు తెలుస్తోంది. దీనిని బట్టి చూస్తే ప్రస్తుతం మొత్తం మూడు పులులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడవుల్లో తిరుగుతున్నాయి.

### నాలుగేళ్ల తర్వాత...

పెద్దపులుల సంచారం నాలుగేళ్ల క్రితం జిల్లాలో పెద్ద ఎత్తున సాగింది. ఇదిగో పులి అంటే అదిగో పులి అన్నట్లు ఏ నోట విన్నా పులులు మాటే వినిపించేంది. అప్పట్లో జిల్లాలోని మణుగూరు, పినపాక, అశ్వాపురం, ఆళ్లపల్లి,గుండాల ఆడవుల్లో పులి జాడలను అటవీ అధికారులు అధికారికంగా గుర్తించారు. ఆ రోజుల్లో ఆళ్లపల్లి, గుండాల మండలాల్లోని అటవీ గ్రామాలైన పాతూరు, మర్కోడు, వెంకటాపురం గ్రామాల్లో పెద్దపులి సంచారం విపరీతంగా ఉంది. ఆ గ్రామాల్లో ఇళ్ల వద్ద కట్టేసి ఉన్న రెండు కాడేడ్లుపై దాడి చేసిన పులి రక్తం తాగి వాటిని చంపేసింది. మరో గేదెను అటవీ ప్రాంతంలోనికి తీసుకెళ్లి తినేసింది. అదేవిధంగా అశ్వాపురం అడవుల్లో సైతం పశువుల మందపై దాడి చేసింది. ఆ తర్వాత ఓ పత్తి చేలో ఉన్న కూలీల సమీపం నుండి పెద్ద పులి పరుగులు తీసింది.

### అడవుల్లో నిఘా నేత్రాలు....

అడవుల్లో జంతువుల సంచారం, వాటి స్థితిగతులను తెలుసుకునేందుకు జిల్లావ్యాప్తంగా మొత్తం 40 ట్రాక్ కెమేరాలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా వన్య ప్రాణుల కదలికలు గమనిస్తుంటారు. మానవ జోక్యం లేకుండా అటవీ ప్రాంతంలో చోటు చేసుకునే పరిణామాలను రికార్డు చేసే సామర్థ్యం ఏర్పాటు చేసిన కెమేరాలకు ఉంది. ప్రస్తుతం జిల్లాలో మూడు పులలతో పాటు జింకలు, అడవి గేదెలు, అడవి పందులు, కొండ గొర్రెలు, దుప్పులు ఉన్నాయి. ఈ ట్రాక్ కెమేరాల ద్వారా వాటి కదిలకలను రికార్డు చేస్తారు. వన్య ప్రాణుల ఆహారపు వేట, సంచారం, పరస్పర ప్రవర్తనలు రికార్డు అయినా సన్నివేషాల ద్వారా శాస్త్రీయ పరిశోధన చేసేందుకు వీలుంటుంది.

### వేటగాళ్లకు అడ్డుకట్ట...

ఏర్పాటు చేసేట్రాక్ కెమేరాలు వేటగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు కూడా ఉపయోగపడుతున్నాయి. రాత్రిపూట చోటు చేసుకునే అక్రమ కార్యకలాపాలకు ఆపేందుకు ఈ నిఘా వ్యవస్థ పెద్ద ఎత్తున సహాయపడుతోంది. వేటగాళ్ల కదలికలు రికార్డుల రూపంలో దొరకడంతో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం లభిస్తోంది. ఈ నిఘా నేత్రాలు అటవీ సంపద సంరక్షణకు కూడా పెద్దఎత్తున ఉపయోగ పడుతున్నాయి.

### ఈనెల 19 నుండి అటవీ జంతువుల గణన : జి.కృష్ణ గౌడ్ జిల్లా అటవీ అధికారి



ఈ నెల 19 నుండి 25 వరకు అటవీ జంతువుల గణన జరగనుంది. ఈ గణనలో జిల్లాలో ఎన్ని అటవీ జంతువులు ఉన్నాయి. మాంసాహారం, శాఖాహారం జంతువులు ఏ మేరకు ఉన్నాయి. అనే దానిని లెక్కకట్టనున్నాము, జిల్లాలోపెద్ద పులుల సంచారం ఉంది. అటవీ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## వడ్డే ఓబన్న జీవిత చరిత్ర భావి తరాలకు ఆదర్శం : కలెక్టర్



**ప్రజాపక్షం/భద్రాచలం :** వడ్డే ఓబన్న జీవిత చరిత్ర భావితరాలకు ఆదర్శం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి చేసిన భీకరపోరులో సైన్యాధ్యక్షునిగో ఓబన్న పోషించిన పాత్ర చాలా గొప్పదని చెప్పారు. భయం ఎరుగని సంచార తెగలైన వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన తెగిన ఆయన చొరవ ఎంతో వీరోచితం అని చెప్పారు.నల్లమల దట్టమైన అడవుల్లో కంపెనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ఓబన్న పాత్ర అంత్యత కీలకం అన్నారు. నర్సింహారెడ్డి ముఖ్య అనుచరునిగా, కుటుంబాన్ని కాపడటంలో ప్రధాన పాత్ర పోషించారని చెప్పారు. నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి కమ్యూనిటీ సంఘాల నాయకులు పి వెంకటేశ్వర్లు, టి దుర్గారావు, బి కనకరాజు, శ్రావణ్ కుమార్, కొదుమూరి సత్యనారాయణ, పి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## చర్ల అటవీ ప్రాంతాల్లో రెడ్‌క్రాస్ సేవలు



**ప్రజాపక్షం/చర్ల :** మండల పరిధిలోని చెన్నాపురం, యర్రంపాడు, గోరుకొండ, రాళ్లగడ్డ అటవీ ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజనులకు ఆదివారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రగ్గులు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా కో ఆర్టినేటర్ డా.ఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలకు నోచుకోని ప్రజలకు రెడ్‌క్రాస్ ద్వారా రూ.5 లక్షల విలువ చేసే రగ్గులు, దుప్పట్లు, దుస్తులను 250 కుటుంబాల వారికి అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వై సూర్యనారాయణ, జి రాజిరెడ్డి, డా.వేముల కామేశ్వరరావు, చర్ల సిఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి, సర్పంచ్ మడకం నంద, ముసికి సోమయ్య, ఎట్టి చిన్ని, ముసికి రాజ్యయ్య, వి వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, మారుతీ నర్సింగ్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/మణుగూరు:** క్రమ క్రమంగా మారుతున్న ఆధునిక కాలంలో అందరూ సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన లోపిస్తోందని, మక్కువ, అవగాహన పెంచుకుంటూ వాటిని నేటి తరంతో కొనసాగించాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం మణుగూరు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ అధ్యక్షతన మాంటిసోరి సత్యభాస్కర స్కూల్ లోనిర్వహించిన ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆర్యవైశ్య మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, బిటిపిఎస్ సీనియర్ కెమిస్ట్ రమా, దోసపాటి రోజా, భోగినేని వరలక్ష్మి లు వ్యవహరించగా, ఈ సందర్భంగా ప్రథమ విజేత బీ. అనిత (ఆదర్శ్ నగర్), ద్వితీయ యాకలక్ష్మి (పీవీ కాలనీ), తృతీయ అనిత( మణుగూరు కుమ్మరి బజార్) లకు, పాల్గొన్న వారికి కన్సోలేషనులను దోసపాటి వెంకటేశ్వరరావు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కే. గౌరీ శంకర్, సెక్రటరీ కిషోర్, ట్రెజరర్ సూర్యనారాయణ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ కడవెండి విశ్వనాథ గుప్తా, బండారు నరసింహారావు, చిత్తలూరి రమేష్ బాబు, వాసవి క్లబ్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీ దింటకుర్తి బ్రహ్మయ్య, క్లబ్స్ జిల్లా అవేర్నెస్ ప్రోగ్రాం ఇంచార్జ్ చిట్టూరి శేషు కుమార్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మణుగూరు దోసపాటి నాగేశ్వరరావు, చిట్టూరి నాగరత్న మణి, కే స్వరాజ్యం, డాక్టర్ ఎంబిబిఎస్ ఎండి గైనకాలజిస్ట్ దోసపాటి మనీషా పాల్గొన్నారు.

# సిపిఐ శత వసంతాల సభను జయప్రదం చేయండి

-చిమ్మపుడిలో జనసేవా దళ్ శిక్షణ






**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ, జనసేవా దళ్ కవాతును జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని చిమ్మపుడి గ్రామంలో మండల స్థాయి జన సేవాదళ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు చింతల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ వందేళ్ల ఉద్యమ ప్రస్థానంలో అనేక పోరాటాలు సాగించిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందన్నారు. వందేళ్ల చరిత్రలో నాటి స్వాతంత్ర్య పోరాటానికి నేటి వరకు ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. అదే స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాడుతుందన్నారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శత వసంతాల ముగింపు సభతో పాటు జనసేవాదళ్ కవాతులో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూల వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి గాడిచర్ల సత్యనారాయణ, నాయకులు షేక్ ఖాజాబీ, లక్ష్మా, చీనా, విష్ణుమూర్తి, రవి, పావురాల రాములు, వెంకటేష్, లక్ష్మి నారాయణ, నరేష్, అల్లు పెద్దిరెడ్డి, కాళంగి చిన్నపిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. ఆదివారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . రాంనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సామినేని మురారి, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధానాచారి, నాయకులు పసుపులేటి సత్యనారాయణ, యేగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, గోనుల నాగేశ్వరరావు, కాకర్ల కళ్యాణ్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు పూర్వ వైభవం

-మాజీ ఎంఎల్ఎ సండ్ర



**ప్రజాపక్షం/ తల్లాడ :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు పూర్వ వైభవం రానుందని అందుకు పంచాయతీ ఎన్నికల్లో వచ్చిన విజయాలే నిదర్శనమని మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు కార్యకర్తలకు మంచి జోష్‌ను నింపాయన్నారు. తల్లాడ మడలం నర్సారావుపేట గ్రామంలో బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను ఆదివారం వెంకట వీరయ్య సన్మానించారు. సన్మానానికి ముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటవీరయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజలు మంచి మెజార్టీతో గెలిపించారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రజలను ఎప్పుడు మోసం చేయదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, మండల నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి.వెంకటలాల్, మురళి, జివిఆర్, శనక్కాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ 20వ క్రికెట్ టోర్నీ






**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురంలో ఎమ్మార్పీఎస్ 20వ క్రికెట్ టోర్నీ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా టోర్నీ నిర్వాహకులు ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథులుగా బహుమతి ప్రధానదాతలుగా హాజరైన నల్లగట్ల సత్య ప్రకాష్, వల్లెపోగు రమేష్, ములకలపల్లి గోపీనాథ్, లెనిన్ విజయ కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి ఆహ్లాదకరంగా ఉండటానికి దోహదపడతాయని అన్నారు. ఈసందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వాహకులను మెచ్చుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్వితీయ బహుమతి ప్రధానదాతలు ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ ముందుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగను స్మరించుకుంటే వారి యొక్క వర్గీకరణ ఫలాలతో ఈ రోజు ప్రతి యువత అన్ని విద్య, వైద్య, అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, అదే విధంగా క్రీడల్లో కూడా గొప్ప స్థాయిలో ముందుకు వెళ్లడానికి గ్రామీణ ప్రాంత క్రీడలు ఉపయోగపడతాయని వాటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఈసందర్భంగా 20వ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ మాట్లాడుతూ ఈ 20వ క్రికెటర్నీ కేవలం మాదిగల గుండె చప్పుడును తెలియపరిచే విధంగా మండలంలోని దాతలు నిర్వాహకులు క్రీడాకారు మాదిగ కులానికి చెందిన వారే కావడం విశేషమని అన్నారు. అనంతరం దళిత జర్నలిస్ట్ ప్రజాపక్షం రిపోర్టర్ గోపీనాథ్ ప్రజాపక్షం దిన పత్రిక క్యాలెండర్లను దళిత నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. టోర్నీని బహుమతి ప్రధాన దాతలు రిబ్బన్ కట్ చేసి టాస్ వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు కృష్ణ, సురేష్, రామకృష్ణ, శేఖర్, భాస్కర్, నరేష్, సాయి, అంబేద్కర్ యువత జగజీవన్ రామ్ కాలనీ వాసులు, మండల మాదిగ యువత, గ్రామ ప్రజలు, మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ తల్లాడ :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రవణ్‌కుమార్ కోరారు. వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఖమ్మం జిల్లా చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో ఒక చారిత్రక సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం తల్లాడలో జరిగిన మీడియా సమావేశంలో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆవిర్భావం నుంచి ఎర్ర జెండా పేదల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, కార్మికులు, రైతుల హక్కుల కోసం పోరాడిందన్నారు. అనేక నిర్బంధాలను తట్టుకుని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. జనవరి 18న జరగే సభకు ఐదు లక్షల మంది హాజరుకానున్నారని శ్రవణ్ తెలిపారు. గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసే సభను జయప్రదం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో రైతు సంఘం నాయకులు నల్లమోతు నర్సింహారావు, మండల కార్యదర్శి ఓర్సు రమేష్, నాయకులు స్వర్ణ రమేష్, పఠాన్ జాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందేలపై దాడి



**ప్రజాపక్షం/ తల్లాడ :** కోడి పందెల స్థావరాలపై పోలీసులు దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో నలుగురు పరారీలో ఉన్నారు. తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం మండల పరిధిలోని బాలపేట గ్రామ శివారులో కోడి పందెలు నిర్వహిస్తున్నారని తెలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించామన్నారు. దాడిలో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో నలుగురు పరారీలో ఉన్నారని నిందితుల నుంచి రూ. 19050 నగదు, నాలుగు కోళ్లు, 12 కత్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వేముల శ్రీను గతంలో కూడా ఇటువంటి నేరాలకు పాల్పడినందున అతనిపై ప్రత్యేక కేసు నమోదు చేయబడుతుందన్నారు.కోడి పందాలు నిర్వహించినా, చైనా మంజాను ఉపయోగించి గాలి పటాలను ఎగురవేసిన తగు చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలంలోని సూరారం గ్రామానికి చెందినబానోత్ నాగరాజు (38) ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూరారం గ్రామానికి చెందిన భానోతు నాగరాజు, తండ్రి వెంకటేశ్వర్లు,కూలి పని అను అతను, తన భార్యతో ఉన్న మనస్పర్థల కారణంగా, గత కొంతకాలంగా ఇద్దరు వేరువేరుగా ఉంటూ జీవనం సాగిస్తున్నారు. తనకున్న టువంటి వ్యక్తి గత సమస్యల వలన, ఒంటరితనాన్ని భరించలేక, భార్యతో ఉన్నటువంటి మనస్పర్థల కారణంగా మనస్తాపం చెంది, తీవ్ర మనోవేదనకు గురి అయ్యి, ఆదివారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో సూరారం గ్రామ శివారున గల తన చేను వద్దకు వెళ్లి అచటనున్న చెట్టుకు ఎడ్ల బండి పలుకుతాడుతో ఉరి వేసుకుని మృతి చెందాడు. తన కుమారుడు నాగరాజు మరణముపై తనకు అనుమానం ఉన్నదని, సమగ్ర స్థాయిలో దర్యాప్తు , విచారణ జరిపి న్యాయం చేయవలెనన్న మృతుడి తల్లి బానోతు జమ్మ (60) సంవత్సరాలు, ఫిర్యాదు పై జూలూరుపాడు పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గజ్జల శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

# ఘనంగా మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

-ముగ్గుల పోటీలు...ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు





**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు కిన్నెర కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. అందమైన రంగవల్లులతో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో మొదటి బహుమతి మొరంపూడి దివ్య 5116 రూ॥లు, ద్వితీయ బహుమతి తాత ఝాన్సీ కుమారి 3116 రూ॥లు, తృతీయ బహుమతి పిన్నమనేని ఉదయశ్రీ 1116 రూ॥లు గెలుపొందారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ అందరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

**పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం...**

మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ పినపాక ప్రభాకర్ విచ్చేసి నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య వారి క్యాలెండర్లను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమ్మ వారి సేవా సంఘాల మేనేజింగ్ కమిటీ మెంబర్ కంకణాల శివాజీ , మణుగూరు కమ్మ సేవా సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి వెంకట రాంబాబు , ప్రధాన కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్, కోశాధికారి మానుకొండ ఉమాకర్, గౌరవ సలహాదారులు పుచ్చకాయల శంకర్, వీరపనేని చెన్నకేశవులు, కమిటీ సభ్యులు, సంఘసభ్యులు, మహిళలుపాల్గొన్నారు.